పగలు కోతులు.. రాత్రి అడవి పందులు

- దిగుబడులు చేతికొచ్చేవేళ పంటలపై దాడులు...
- చేలల్లో వానర మూకల స్వైరవిహారం
- పొలాల వద్ద రైతుల జాగారం
- తీవ్రంగా నష్టపోతున్న కర్షకులు
- కట్టడికి చర్యలు తీసుకోవాలని వేడుకోలు

7



హాస్టల్ వార్డెన్‌ను విధుల నుంచి తొలగించండి



అధికారికి వినతి పత్రం ఇస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : దొనబండ ఎస్సీ హాస్టల్ వార్డెన్ సురేష్‌ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని కోరుతూ బుధవారం పీడీఎస్‌యూ నాయకులు సాంఘీక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ గత సంవత్సరం హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు ఇవ్వకుండా తన సొంతానికి వాడుకున్నాడన్నారు. సురేష్ వేధింపుల వల్లనే లక్షెట్టిపేట హాస్టల్ వార్డెన్ ఆత్మహత్యాయత్నం చేశాడనే ఆరోపణలు ఉన్నాయన్నారు. వెంటనే వార్డెన్‌సురేష్‌ను విధుల నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్ పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు

హాజీపూర్, అక్టోబర్ 22 (ఆంధ్రజ్యోతి) : హాజీపూర్ మండల పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ గ్రామంలో గేదె జాతికి చెందిన 118, ఆవు జాతికి చెందిన 76 పశువులకు టీకాలు వేయగా, దొనబండ గ్రామంలో 140, గుడిపేట వార్డులో 160 పశువులకు టీకాలు అందజేశారు.

ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగనుందని అధికారులు తెలిపారు. గ్రామాలకు వచ్చే పశు వైద్య బృందాలతో రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని, వ్యాధుల నుంచి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డా. శాంతి రేఖ, దొనబండ పశు వైద్య అధికారి డా. హరిక, ఎల్.ఎస్. ఏ. స్రవంతి, పశు వైద్య సహాయకులు నారాయణ, పద్మ, గోపాల మిత్ర, రవి పాల్గొన్నారు.

డీసీసీ పీఠం వరించేదెవరినో?



- ఏఐసీసీ చేతిలో ఆశావహుల భవిష్యత్తు
- పదవి కోసం జిల్లాలో 29 మంది దరఖాస్తు
- నెలాఖరులోగా కొలిక్కికానున్న ఎంపిక ప్రక్రియ
- వచ్చేనెల మొదటి వారంలో తుది నిర్ణయం

మంచిర్యాల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జిల్లా కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ అధికార పార్టీ నాయకుల్లో నెలకొంది. దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ముగియగా, త్వరలో డీసీసీ అధ్యక్ష పదవి కోసం నియామకం పూర్తికానుంది. డీసీసీ పదవికి ఎన్నడూ లేనంత పోటీ ఈసారి నెలకొన డంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఏఐసీసీ అ బ్జర్వర్లు జిల్లాలో పర్యటించడం, మూడు రోజుల పా టు స్థానికంగా ఉండి పార్టీకి చెందిన ముఖ్య నేతల అభిప్రాయాలు సేకరించడంతో అసలు పదవి ఎవరిని వరిస్తుందోనన్న చర్చ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో పదవుల నియామకం చేపట్టనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయం లో పదవులు ఆశించి భంగపడ్డ నేతలు, జిల్లా స్థాయిలో పార్టీ కోసం ఏళ్లతరబడి కష్టపడ్డ ముఖ్య నాయకులకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని, అధిష్టానం ప్రకటించడంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ఎమ్మెల్యేల సూచనలతో దరఖాస్తు..

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం ఏకంగా 29 మంది దరఖాస్తులు సమర్పించడం గమనార్హం. ఇందులో సీనియర్లు, గతంలో వివిధ పదవులను అ లంకరించిన వారితోపాటు కొత్తవారు కూడా దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి సెగ్మెంట్ల పరిధిలో ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల సూచనలతో వారంతా దరఖాస్తు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. డీసీసీ రేసులో ఉండి దరఖాస్తు చేసుకున్న వారిలో సీనియర్లు మంచిర్యాల నియోజకవర్గం నుంచి ప్రస్తుత డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కేవీ ప్రతాప్, డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, గడ్డం త్రిమూర్తి, చెన్నూరు నియోజక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, పిన్నింటి రఘునాథరెడ్డి, నూకల రమేష్, బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి కారుకూరి రాంచందర్, తదితరులు ఉన్నారు. వారిలో ఒకరిని డీసీసీ పదవి వరించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏఐసీసీ చేతిలోనే భవితవ్యం..

డీసీసీ చైర్మన్ పదవి నియామకం పూర్తిగా ఏఐసీసీ చేతిలోనే ఉండగా, కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయంపైనే ఆశావహుల భవితవ్యం ఆధారపడి ఉంది. డీసీసీ పదవి భర్తీ కోసం ఏఐసీసీ పరిశీలకులు సురేష్‌కుమార్ ఈ నెల 16 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించారు. ఆశావహుల నుంచి స్వయంగా ఆయనే దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వివిధ సెగ్మెంట్ల పరిధిలోని..

(తరువాయి 7లో)

పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్‌కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నవంబర్ 1నుంచి పత్తికొనుగోలు చేపట్టనున్నందున కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమా ర్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో అధికారు లు, జిన్నింగు మిల్లుల నిర్వాహకులతో సమావేశం నిర్వ హించా రు. కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపో కుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. సీసీఐకి పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్‌యాప్‌లో రైతులు తమ వివరాలను నమోదు చేసుకుని పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలన్నారు. నాణ్యత లేని, రంగు మారిన పత్తిని కొనుగోలు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌కుమార్ దీపక్

పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. ఆధార్ నెంబర్‌కు అనుసం ధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయఅధికారి, పోలీసు అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షిస్తామన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

2024-25 సంవత్సరం ఖరీఫ్, రబీలకు సంబంధించి జిల్లాలోని రైసుమిల్లులకు కేటాయించిన సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించా రు. కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరిధాన్యంకోసం బ్యాంకు గ్యారంటీలు ఒప్పందాలు సమర్పించాలన్నారు. లక్ష్యాలను పూర్తి చేయని డిఫాల్టర్ రైసుమిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

- మంత్రి వివేక్‌వెంకటస్వామి



మృతుడి కుటుంబీకులతో మాట్లాడుతున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : గోదావరి నదిలో స్నానానికి వెళ్లి మృతిచెందిన శ్రీశైలం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి గ్రామానికి చెందిన యువకుడు శ్రీశైలం సోమవారం గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ నీటిలో గల్లంతై మృతిచెందగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం మృతదేహాన్ని మంత్రి వివేక్‌వెంకటస్వామి సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబీకులతో మాట్లాడారు. యువకుడి మృతి దారుణమని, ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కోటపల్లి : ఇటీవల కరీంనగర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన విద్యార్థి నదీమొద్దీన్ కుటుంబ సభ్యులను బుధవారం మంత్రి వివేక్‌వెంకటస్వామి పరామర్శించారు. అన్నారం గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి విద్యార్థి మృతి వివరాలను తెలుసుకుని కుటుంబీకులను ఓదార్చారు. నాయకులు బాపురెడ్డి ఉన్నారు.

హాజీపూర్ : మాజీ సర్పంచ్ కుటుంబాన్ని బుధవారం కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. పడ్తనపల్లి మాజీ సర్పంచ్ అంకం కృష్ణమూర్తి తండ్రి మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజయ్య ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మంత్రి వివేక్ వెంకటటస్వామి మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి నివాస గృహానికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి రాజయ్య చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజయ్య సతీమణి మాజీ సర్పంచ్ దివంగత లక్ష్మిని గుర్తు చేసుకుని రాజయ్య కుమారులు అయిన మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ ఉప సర్పంచ్ మారుతిలతో మాట్లాడుతూ కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. మంత్రి వెంట మాజీ సర్పంచ్ రేగుంట లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, స్థానిక నాయకులు పనాస రాజయ్య, చెరుకు మల్లయ్య, ధర్మరాజు, నల్ల రవి తదితరులు ఉన్నారు.

పోలీసు ఆయుధాలపై అవగాహన ఉండాలి

- ఎస్ఐ జి. రాజశేఖర్



ఓపెన్‌హౌజ్‌లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఐ రాజశేఖర్

మందమర్రిటౌన్, అక్టోబరు22 (ఆంధ్రజ్యోతి): పోలీసు విధి విధానాలతో పాటు వారి వినియోగిస్తున్న ఆయుధాలతోపాటు చట్టాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని రామకృష్ణాపూర్ ఎస్ఐ జి. రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన ఓ పెన్‌హౌజ్ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు బయటి ప్రపంచానికి సంబంధించి విషయ పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. ప్రధానంగా ప్రజా ఆస్తుల రక్షణతో పాటు సంఘ విద్రోహ శక్తులను అరికట్టేందుకు ప్రాణాలు కోల్పోతున్న పోలీసు త్యాగాల గురించి విద్యార్థులకు తె లిసి ఉండాలని, ఈ ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో ప్రతి ఒక్క అంశంతో పాటు ఇతర విషయాలను విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఉన్న ఆయుధాలను ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

కలెక్టర్ కుమార్ దీపక్



నెన్నెల కస్తూర్బా విద్యాలయం పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

నెన్నెల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం, హైస్కూల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటశాల, రిజిష్టర్లను పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల విద్యతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలుగల ఆహారం, శుద్ధ మైన తాగునీరు అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. ప్రశ్నలు అడిగి వారితో సమాధానాలు రాబట్టారు. పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, పిల్లలు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. కస్తూర్బా పాఠశాల అదనపు భవనం, హై స్కూల్‌లో మూత్రశాలల నిర్మాణాన్ని పరిశీలించారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను సూచించారు. వేగంగా పనులు పూర్తి చేసి భవనం ఉపయోగంలోకి వచ్చేలా చూడాలన్నారు.

కార్యాలయాలు తనిఖీ

మండల పరిషత్తు, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ కు మార్ దీపక్ సందర్శించారు. ఆఫీసుల పరిసరాలు, రికార్డులు, హాజరు రిజిష్టరు, పరిశీలించి, సిబ్బంది వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వివిధ ధృవ పత్రాలకు చేసుకున్న దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని సూచించారు. ఆయన వెంట డీఎల్ పీవో సతీష్, ఎంపీడీవో అబ్దుల్ హై, తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

జైపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను, ఇంటి పన్నుల వసూళ్లను పరిశీలించారు.

గూడెంగుట్టలో మొదలైన కార్తీక శోభ

- సత్యదేవుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు



గూడెంలో సత్యదేవున్ని దర్శించుకుంటున్న భక్తజనం

దండేపల్లి అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించు కోని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తుల సందడి మొదలైంది. బుధవారం వందలాది మంది భక్తులతో తరలివచ్చి సత్యదేవుడిని దర్శించుకున్నారు. ఉదయం గోదావరి నదిలో భక్తులు కార్తీక పుణ్యస్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలతో గోదావరి నదిలో కార్తీకదీపాలను వదిలి ప్రత్యేక పూజలు చేశారు.

వందలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా స్వామి వ్రతాన్ని నోముకొని పూజలు చేశారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సతీష్

ముగిసిన ఫైలేరియా సర్వే

లక్షెట్టిపేట, అక్టోబరు, 22 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పది రోజుల పాటు చేపడుతున్న టాస్ వన్ ఫైలేరియా వ్యాధి నిర్ధారణ సర్వే బుధవారంతో ముగిసింది. చివరిరోజు లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని మోదెల, ఇటిక్యాలతో పాటు మండలంలోని చందారం, వెంకట్రావుపేట గ్రామాల్లో ఫైలేరియా నిర్ధారణ పరీక్ష శిబిరాలను నిర్వహించి వైద్య పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ర్యాండమ్‌గా 60 ఇళ్లలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.

240ఇళ్లలో సుమారు 420 మందికి ర్యాపిడ్ కిట్ల ద్వారా ఫైలేరియా పరీక్షలు చేసి వాటి నివేదికలు ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు శోభ, మార్త, ల్యాబ్ టెక్నీషియన్ అబీబ్‌ఖాన్, ఎంఎల్‌హెచ్‌పీలు సుమలత, రజిత, స్రవంతి, హెల్త్ అసిస్టెంట్ గఫూర్, ఇసాక్, అహ్మద్, వేణు, ఎఎన్‌ఎంలు తిరుమల, మంకుబాయి, ఏసువర, విజయదర్శిని, చిలుకమ్మ, నర్సమ్మ, పారాజ్యోతితో పాటు ఆశా వర్కర్లు, ఆయాలు ఉన్నారు.

విద్యారంగ బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం


రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో దీపక్‌కుమార్

కెరమెరి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యారంగాన్ని బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్, డీఈవో దీపక్ తివారి అన్నారు. మండలంలోని గోయగాం మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందాపూర్ పాఠశాలలను బుధవారం సందర్శించి రిజస్టర్లు, వంటశాల , మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగు నీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో అంజద్ పాషా, ఎంఈవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

సిర్పూర్(యు), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం సిర్పూర్(యు) ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవంలో ఫ్లాగ్ డేతో పాటు మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో పోలీసులు, ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు నివాళ్ళులర్పించారు.

యూటర్న్ లేక ఇబ్బందులు


దేవులగూడ వద్ద మూసి వేసిన యూటర్న్

● దేవులగూడ వద్ద మూసివేసిన అధికారులు ● రాకపోకలకు గ్రామస్థుల అవస్థలు

రెబ్బెన అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవులగూడ వద్ద యూటర్న్‌ను అధికారులు వారం రోజుల క్రితం మూసివేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మంచిర్యాల-చంద్రాపూర్ జాతీయ రహదారితో రెబ్బెన మండల వాసులకు మెరుగైన రోడ్డు సౌకర్య ఏర్పడినప్పటికీ రెబ్బెన మండలం దేవులగూడ వద్ద యూటర్న్ అధికారులు వారం రోజుల క్రితం రాత్రికి రాత్రే మూసివేశారు. దీంతో ఈ గ్రామ ప్రజలతో పాటు అనుసంధాన గ్రామాల ప్రజలకు రోడ్డుకు అటువైపు వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ గ్రామాల సమీపంలో ఉన్న నంబాల, నారాయణపూర్, గంగాపూర్, తుంగెడతో పాటు అనేక గ్రామాలకు నేరుగా దేవులగూడ నుంచి ఆసి ఫాబాద్, మంచిర్యాలకు పోయేందుకు అవకాశం ఉంది. ఈ గ్రామ సమీపంలో ఉన్న యూటర్న్ అధికారులు మూసివేయడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో నడిపే వారు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ గ్రామ సమీపం నుంచి యూటర్న్ తీసుకోవాంటే కిలోమీటర్ల దూరం వెళ్లి రావాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఏర్పడింది. నంబాల, నారాయణపూర్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, లారీలకు ఇదే పరిస్థితి. దీంతో వాహనదారులు ఇబ్బందుల పాలవుతున్నా రు. దేవులగూడ వద్ద యూటర్న్ మూసివేయడంతో మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడుతోంది. 12 గ్రామాల ప్రజలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే ఈ యూటర్న్ ఒక్కసారి మూసివేయడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం యూటర్న్ అందుబాటులో లేక పోవటంతో సర్వీస్ రోడ్డు గుండా రెబ్బెనకు వెళుతున్నారు. ఓ వైపు గంగాపూర్, నంబాల వైపు నుంచి వచ్చే వాహనాలు రెబ్బెనకు చేరుకోవాలంటే సుమారు 6 కిలోమీటర్ల దూరం వెళ్లి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. 300 మీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వచ్చేందుకు 6 కిలోమీటర్ల దూరం ప్రయాణించలేక వాహనదారులు రాంగ్‌రూట్‌లో వెళుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య నిత్యం ఏర్పడుతోంది. ఈ రూట్‌లో భారీ వాహనాలు వెళ్లాలంటే మరింత ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ విషయమై సంబంధిత నేష నల్ హైవే అధికారులను అడితే స్పష్టమైన సమాధానం రావడం లేదని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మూసివేతతో ఇబ్బందులు పడుతున్నాం..

శ్రీనివాస్, దేవులగూడ

దేవులగూడ వద్ద యూటర్న్ మూసివేయడం తో చాలా ఇబ్బందులు పడుతున్నాం. రెబ్బెనకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోవాలంటే 6 కిలో మీటర్ల దూరం వెళ్లి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూ టర్న్ ఉంటే కేవలం 2.5 కిలో మీటర్ల దూరం లోనే చేరుకునే అవకాశం ఉండేది. ప్రతి రోజు ఏదో ఒక పనిపై రెబ్బెనకు వెళ్లాల్సి ఉంటుంది. అందరికి ఈ సమస్య ఏర్పడుతోంది. అధికారులు వెంటనే యూటర్న్‌ను పునరుద్ధరించాలి.



వెంటనే ప్రారంభించాలి..

వెంకట స్వామి, దేవులగూడ

రెబ్బెన ఫ్లైఓవర్ ఎక్కిన తర్వాత గోలేటి ఎక్స్ రోడ్డు వరకు సుమారు కిలో మీటర్ దూరం వరకు ఎక్కడ కూడా యూటర్న్ లేదు. వాహనాలతో రోడ్డు దాటాలంటే అనవసరం కిలో మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేవులగూడ వద్ద వెంటనే యూటర్న్‌ను ప్రారంభించాలి. అధికారులు దీనిపై పునరాలోచించి చర్యలు తీసుకోవాలి.



ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది..

టి.రాజేశ్వర రావు, దేవులగూడ

దేవులగూడ వద్ద యూటర్న్ మూసివేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అధికారులు వెంటనే యూటర్న్ పునఃప్రారంభించాలి. రోడ్డు దాటాలంటే కిలో మీటర్ల దూరం పోవాల్సిన పరిస్థితి ఉంది. దీంతో సమయం వృధా అవుతుంది. అధికారులు ఈ విషయంలో పునరాలోచించి తిరిగి ప్రారంభిస్తే సమస్య పరిష్కారమవుతుంది.



మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య


యాకూబ్(ఫైల్)

నెన్నెల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ముస్లిం వాడకు చెందిన షేక్ యాకూబ్ (25) అనే యువకుడు మద్యం మత్తులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ప్రసాద్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. యాకూబ్ కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ విషయంలో భార్యభర్తలకు గొడవలు జరిగేవి. బుధవారం ఉదయం మద్యం మత్తులో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో అతడి కోసం కుటుంబ సభ్యులు వెతికారు. గ్రామ శివారులోని రాజిరెడ్డి మామిడి తోటలో ఉరేసుకొని విగత జీవిగా కనిపించాడు. యాకూబ్ తండ్రి మహబూబ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

పురుగుల మందు తాగి మహిళ..

కౌటాల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నెపల్లికి చెందిన లెండుగురె రేణుక(30) అనే మహిళ మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రేణుక కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన పురు గుల మందు తాగింది. కుటుంబీకులు గమనించి మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బైక్ చోరీ కేసులో ఆరు నెలల జైలు శిక్ష

మంచిర్యాల క్రైం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసిన కేసులో గుండేటి రాకేష్‌కు ఆరు నెలల జైలు శిక్షతో పటు వంద రూపాయల జరిమానా విధిస్తూ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిరోష తీర్పునిచ్చినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాలకు చెందిన భారత్ రేన్వా తన స్కూటీని సూర్యనగర్‌కు చెందిన గుండేటి రాకేష్ చోరీ చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపారు. కోర్టులో రాకేష్‌ను హాజరుపర్చగా నేరం రుజువు కావడంతో ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

నాటు సారా విక్రయిస్తే పోలీసులకు పట్టిస్తాం


ప్రతిజ్ఞ చేస్తున్న ఖర్జీ గ్రామ యువకులు

దహెగాం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖర్జి గ్రామంలో నాటు సారా విక్రయిస్తే పోలీసులకు పట్టించాలని గ్రామ యువకులు బుధవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటు సారా సేవించడం వల్ల కుటుంబాలు చిన్నా భిన్నమవుతున్నాయని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. గ్రామంలో నాటు సారా విక్రయించినా, తయారు చేసినా, రవాణా చేసినా పట్టుకుని పోలీసులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

404 గ్రాముల గంజాయి పట్టివేత

చింతలమానేపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): చింతలమానేపల్లి మండలం టీకంగూడ గ్రామంలో బుధవారం జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ వాహిదుద్దీన్ ఆదేశాల మేరకు దాడి చేసి 404 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. టీకంగూడ గ్రామానికి చెందిన శాంతబాయి, ఆమె కుమారుడు వ్యవసాయం చేస్తుండగా వ్యవసాయంలో లాభం లేదని అధిక డబ్బులకు ఆశ పడి గంజాయి అమ్మేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజుల కిందట దాదాపు కిలో ఎండు గంజాయి కొనుగోలు చేసి ఇంటికి తీసుకు వచ్చి దాచి పెట్టారు. ఇందులో సగం అమ్మగా మిగిలిన దాన్ని ఇంట్లో దాచి పెట్టారు. బుధవారం శాంతాబయి ఇంట్లో ఉన్న ఎండు గంజాయి రన్‌వెల్లి శివారులో ఉన్న తమ చేనులో దాచి పెట్టేందుకు వెళుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు శాంతాబాయిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడిలో ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యం


మాట్లాతున్న జీఎం రాధాక్రిష్ణ

మందమర్రిటౌన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కోల్‌బెల్ట్ ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ఏకైక లక్ష్యంగా ఈ నెల 26న బెల్లంపల్లిలోనిఎఎంసీ గ్రౌండ్‌లో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మదమర్రి జీఎం రాధాక్రిష్ణ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సీఎండీ బల్‌రాం ఆదేశాల మేరకు యాజమాన్యం సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రధానంగా బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలకు సంబంధించి ఈ జాబ్‌మేళా ఉంటుందని చెప్పారు. ఏడో తరగతి నుంచి పీజీ తోపాటు ఐటీఐ ఎంవీసీటీలో శిక్షణ పొందినవారు కూడా మేళాకు హాజరుకావచ్చునన్నారు. దీనికి హాజరయ్యే యువతి, యువకులు వారి వారి సర్టిఫికెట్లు వెంట తీసుకురావాలని సూచించారు. 60 కార్పొరేట్ కంపెనీలు హాజరవుతున్నాయని అన్నారు. ఎవరికైన ఏమైనా సందేహాలు ఉంటే సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించాలని కోరారు. ఈ మేళా సందర్భంగా హాజరయ్యేవారందరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, పీఎం శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర వాడలకు ప్రోత్సాహక బహుమతులు


చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న అధికారులు, ఉద్యోగులు

రెబ్బెన, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇంటి పరిసరాలను మాత్రమే కాకుండా వాడను పరిశుభ్రంగా ఉంచుకుతున్న ప్రతీ కుటుంబానికి స్వచ్ఛత ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు జీఎం ఎం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం గోలేటిలోని జీటీసీఓఏ క్లబ్ పరిసరాల్లో స్వచ్ఛత కోసం శ్రమదానం చేశారు. గంటన్నర పాటు జీఎం విజయభాస్క ర్‌రెడ్డి ఏరియా అధికారులు, జీఎం కార్యాలయ ఉద్యోగులతో కలిసి చెత్తాచెదారం, గడ్డి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిచారు. గాలి వానకు విరిగి పోయి ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు తమ ఇంటిని ఎలాగైతే పరిశుభ్రంగా ఉంచుకుంటారో అదే విధంగా పరిసరాలను ఉంచుకోవాలని సూచించారు. త్వరలోనే గోలేటి టౌన్ షిప్‌లో పర్యటించి చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉన్న వాడలోని ప్రతీ ఇంటికి ఒక ప్రోత్సాహక బహుమతి అందిస్తామని అన్నారు. బెల్లంపల్లి ఏరియాలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధానికి చర్యలు చేపడుతామన్నారు. ఉద్యోగ కుటుంబాలు ప్లాస్టిక్ వినియోగడానికి బదులు పేపర్, గ్లాస్, మట్టి వస్తువులను వినియోగించాలని పిలుపునిచ్చారు. మరో పది రోజుల పాటు స్వచ్ఛత కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని ఉద్యోగులకు సూచించారు. ఉత్సాహంగా పని చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు శ్రీనివాస్, ఏరియా అధికారులు ఉజ్వల్ కుమార్ బెహరా, ఎస్ఓటు జీఎం రాజమల్లు, డీజీఎం మదీనా బాషా, ఎన్విరాల్‌మెంట్ అధికారి రమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీధర్, రవికుమార్, సాగర్, ముజీబ్, రాకేష్‌బాబు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి


ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

సిర్పూర్(టి), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పనులను లబ్ధిదారులు 45 రోజుల లోపు ప్రారంభించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మొదటి విడతలో మంజూరయిన 70 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరయిన ప్రతి లబ్ధిదారుడు పనులు ప్రారంభించాలని చెప్పారు. లేని పక్షంలో మంజూరు పత్రాలు రద్దు అయి ఇతరులు అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు ఇస్తుందన్నారు. అనంతరం ఎంపీడీవో ఆవరణలో గతంలో నిర్మించిన నమూనా భవనంకు మరమ్మతులు చేసి గ్రంథాలయంను ప్రారంభించారు. మండల కేంద్రంలో గ్రంథాలయం లేక పోవడంతో పాఠకుల సౌకర్యార్థం గ్రంథాలయంను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం లోనవెల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద మంజూరు రూ.30 లక్షలతో లోనవెల్లి నుంచి పెన్‌గంగా వరకు, పారిగాం నుంచి పెన్‌గంగా వరకు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామానికి చెందిన బుద్ద బాలకిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణ, ఏఈ సజీయోద్దీన్, ఈవో తిరుపతి, బీజేపీ నాయకులు లావణ్య, అశోక్, ఆశోక్ ఆర్యా, సాయి, ప్రశాంత్, విలాస్, బాలాజీ, సత్యనారాయణ, శంకర్, మారుతి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం దృష్టికి జాతీయ రహదారి పనుల విషయాన్ని తీసుకెళ్లామని ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. కాగజ్‌నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రీత్‌మిలన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "కాగజ్‌నగర్ పట్టణ అభివృద్ధి కోసం కాగజ్‌నగర్ నుంచి నాగ్‌పూర్ వరకు నాలుగు వరసల జాతీయ రహదారి పనులకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి యత్నం

సెక్యూరిటీ అలారం మోగడంతో పారిపోయిన దుండగుడు


బ్యాంకులో పరిశీలిస్తున్న ఎస్సై వెంకటకృష్ణ

రెబ్బెన, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగుడు చోరీకి యత్నించాడు. బ్యాంకు కిటికి ఊచలను తొలగించి దుండగుడు బ్యాంకులోకి ప్రవేశించాడు. ముందుగా క్యాషియర్ క్యాబిన్‌లోని డ్రాలో డబ్బుల కోసం వెతకగా ఎలాంటి నగదు లభించ లేదు. దీంతో అకౌంటెంట్ టేబుల్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న డ్రాలో వెతకగా ఫలితం లేక పోవడంతో నేరుగా మేనేజర్ గదిలోకి వెళ్లి అక్కడ ఉన్న సీసీ కెమరాల వైపును తొలగించి బ్యాంకు లాకర్ గది తాళం పగలగొట్టే ప్రయత్నం చేశారు. దాంతో బ్యాంకులో ఉనన సెక్యూరిటీ అలారం మోగడంతో పాటు మేనేజర్ సెల్‌కు సెక్యూరిటీ అలారం వచ్చింది. అప్రమత్తమైన మేనేజర్ శ్రీకాంత్, వెంటనే క్యాషియర్ ప్రసాద్‌ను అప్రమత్తం చేసి బ్యాంకు వద్దకు వెళ్లి గమనించాలని ఆదేశించారు. హుటాహుటిన ప్రసాద్ బ్యాంకు వద్దకు చేరుకోగా అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బ్యాంకు ఉత్తరం వైపున ఉన్న కిటికీ నుంచి బయటకు దూకి పారిపోయాడు. ప్రసాద్ 100 డయల్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. బ్యాంకు, పోలీసు సిబ్బంది బ్యాంకు షెటర్ తాళాలు తెరిచి బ్యాంకు లోపలికి వెళ్లి పరిశీలించారు. ఉత్తరం వైపు ఉన్న కిటికీ ఊచలు తొలగించి కిటికీ అద్దాలు పగలగొట్టి దొంగ బ్యాంకులోకి ప్రవేశిం చినట్లు గుర్తించారు. క్యాషియర్, అకౌంటెంట్‌తో పాటు మేనేజర్ గదులను పరిశీలించారు. లాకర్ తాళం పగ లగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ సెక్యూరిటీ అలారం మోగడంతో దొంగ పారిపోయినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న ఏఎస్పీ చిత్తరంజన్, సీఐ సంజ య్, ఎస్సై వెంకటకృష్ణలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగ ఆచూకీ తెలుసుకునేందుకు వెంటనే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లను రప్పించి వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. దొంగను పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బ్యాంకు నుంచి ఎలాంటి డబ్బు గానీ, బంగారం గాని చోరీకి గురి కాలేదని మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

బీసీ ధర్నాను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బీసీ జేఏసీ నాయకులు

చెన్నూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రిజర్వేషన్‌ను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం హైద రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టే బీసీల మహా ధర్నాను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు సిద్ది రమేశ్‌యాద వ్, సాధనబోయిన కృష్ణ, మామిడి పోశం అన్నారు. చెన్నూరులో బుధ వారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశా రు. రాష్ట్ర ప్రభుత్వం దీని కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల న్నారు. బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలే రక్షణ చట్టాలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు 56 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు కృష్ణమాచారి, కిట్టేష్, జడల మల్లేష్, నెన్నెల భీమయ్య, నరిగె శ్రీశైలం, సమ్మయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

జగిత్యాలరూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాతో పాటు నిజామాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈనెల 13న జగిత్యాల రూరల్ స్టేషన్ పరిధిలోని ధరూర్ గ్రామంలో నాలుగు ఇళ్లలో తెల్లవారుజామున తాళాలు పగులకొట్టి బంగారు, వెండి, నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో మూడు పోలీసు బృందాలు దొంగల కోసం గాలింపు చేపట్టి మహారాష్ట్రకు చెందిన మ్యాకల్‌వర్ సాయినాథ్, ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లికి చెందిన ముండె శ్రీకాంత్, మైనర్ బాలుడిని బుధవారం ధరూర్ బైపాస్ రోడ్డులో కారులో వెళ్తుండగా పట్టుకున్నట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. కొంతకాలంగా ఈ ముఠా జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో పలు చోరీలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరి నుంచి 24.5 గ్రాముల బంగారం 19 వేల నగదు, ఓ కారు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న ట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ముఠాకు చెందిన మహారాష్ట్రలోని హింగోళి జిల్లాకు చెందిన మార్కులే అనిల్‌తో పాటుగా మరికొంత మంది పరారీలో ఉన్నారని, వీరి ని త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన పోలీసు బృందాలను ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్ అభినందించారు.



పగలు కోతులు రాత్రి అడవి పందులు

- దిగుబడులు చేతికొచ్చేవేళ పంటలపై దాడులు..ధ్వంసం
- చేలల్లో వానర మూకల స్వైరవిహారం
- పొలాల వద్ద రైతుల జాగారం

నెన్నెల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : దిగుబడులు చేతికొచ్చేవేళ అడవి పందులు, కోతులు పంటలపై దాడులు చేసి బీభత్సం సృష్టిస్తున్నాయి. వాటి బారి నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. పగలంతా వానర మూకలు సతాయిస్తుండగా, రాత్రుళ్లు అడవి పందులు బెంబేలెత్తిస్తున్నాయి.పంట పొలాల పరిసర పొదల్లో తిష్ఠ వేసి అదను చూసి కోతుల గుంపులు మూకుమ్మడిగా పంటలపై దాడులు చేస్తున్నాయి. రైతులు తేరుకునే లోపే పంటను పీకేసి కుప్ప పెట్టేస్తున్నాయి. అడవి పందులు మక్క కంకులను, పత్తి కాయలను, వరి గొలుసులను తిని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి.

కోటపల్లి మండలం నాగం పేటలో వారం రోజుల్లో 50 ఎకరాల పత్తి పంటను ధ్వంసం చేశాయంటే అడవి పందుల బెడదల ఏమేరకు ఉందో అర్థం చేసుకోవ చ్చు. పంటలను రక్షించుకునే క్రమంలో వన్యప్రాణుల దాడిలో రైతులు గాయాలపాలవుతున్నారు. తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కన్నెపల్లి మండలం సుర్జాపూర్ వద్ద సెప్టెం బరు 16న అడవి పంది దాడిలో వెంకటాపూర్ గ్రామా నికి చెందిన రైతు దాగా మ రామయ్య మృతి చెందాడు. పలు గ్రామాల్లో గాయాలపాలైన వారు పదుల సంఖ్యలో ఉన్నారు. వేల రూపాయలతో సోలార్ ఫెన్సింగ్, జాలి ఫెన్సింగ్ వేసుకున్నప్పటికీ లాభం లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు.

కునుకు కరువు...

చీకటి పడిందే తడవుగా అడవి పందులు చేలపై దండెత్తుతున్నాయి. పంటల్ని నాశనం చేస్తూ రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తు న్నాయి. వరి పొలాలు పొట్టకొచ్చాయి. కొన్ని ఇప్పటికే ఈని గింజ కడ్తున్నాయి. పత్తిచేలు గూడ, కాత దశలో ఉన్నాయి. మక్క కంకులు కోతకొచ్చాయి. ఇలాంటి కీలక దశలో ఉన్న పంట చేలల్లో రాత్రి వేళల్లో అడవి పందులు చెలరేగి పోతున్నాయని రైతులు చెప్పారు. అటవీ శివారు గ్రామాల్లో పందుల మందలు చేలల్లో పత్తి చెట్లను విరగ్గొట్టడం, కాయలను కొరకడం, పంట ను తొక్కి చెల్లాచెదురు చేస్తుండటంతో ఏం చేయాలో తోచడం లేదంటున్నారు. ఎప్పుడు వచ్చి చేలో పడతాయో అని అక్కడే మంచెలు ఏర్పాటు చేసుకొని నెగళ్లు పెట్టుకొని రైతులు జాగారం చేయాల్సి వస్తోంది.

ముప్పు తిప్పల పెడుతున్న కోతుల గుంపులు..

కోతులు అడవులు వీడి పంటచేలపై పడ్డాయి. చేల చుట్టపక్క పొదల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని గుంపులుగా పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. లేత పత్తి కాయలను కొరికి పడేయడం, కొమ్మలను విరిచేయడం, వరి గొలుసులను తింటూ తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయని రైతులు చెప్పారు. ఓ వైపు నుంచి వెళ్లగొడితే మరో వైపు నుంచి చొచ్చుకొస్తున్నాయని అంటున్నారు. చేల వద్ద కాపలదారులను పెట్టడం, ఇతర ఏర్పాట్ల కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. రైతులు కోతుల బెడద నుంచి పంటలను రక్షించుకునేందుకు నానాతంటాలు పడుతున్నారు. చేల కావలి కోసం కొందరు రైతులు ప్రత్యేకంగా శునకాలను పెంచుకుంటున్నారు. వాటిని వెంటబెట్టుకొని చేలకు వెళ్తున్నారు. చేల చుట్టు పాత చీరెలు, నైలాన్ వలలు కడ్తూ పంటను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.



అడవి పందుల దాడిలో ధ్వంసమైన పత్తి పంటను చూపిస్తున్న రైతులు

ఒకే రాత్రి ఎకరం పత్తి చేను ధ్వంసం చేశాయి

కొండు రమణ, పత్తి రైతు, నెన్నెల



నెన్నెల శివారులో 14 ఎకరాలు కౌలుకు తీసుకొని లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేస్తున్నాను. మరో నెల రోజుల్లో పత్తి సేకరించుకునే వేళ అడవి పందుల బెడద తీవ్రమైంది. ఒకే ఒక రాత్రి ఎకరం విస్తీర్ణంలో పత్తిపంటను ధ్వంసం చేశాయి. చెట్లన్ని గూడు వేసి, కాయలన్ని పనికి రాకుండా కొరికి పడేశాయి. రాత్రులు చేల వద్ద టపాకాయలు కాలుస్తూ జాగారం ఉండాల్సి వస్తోంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో మూల నుంచి చేలోకి దూరుతున్నాయి. అడవి పందులతో పంట తీవ్రంగా నష్టపోయాను. ప్రభుత్వం ఆదుకోవాలి.

కోతుల బెడదను తట్టుకోలేక పోతున్నాం

సంతోషం తిరుపతి, ఆవడం, నెన్నెల



తెల్లారింది మొదలు కోతుల బెడద మొదలవుతుంది. గుంపులు గుంపులుగా పంటలపై దాడి చేస్తున్నాయి. వరి, పత్తి చేలల్లో చేరి తిన్నంత తినేసి, పీకి కుప్పలు పెడ్తున్నాయి. చేల చుట్టు పొదల్లో, చెట్ల పైన మకాం ఏర్పాటు చేసుకొని రైతులను ముప్పు తిప్పలు పెడ్తున్నాయి. ఓవైపు నుంచి తరిమితే మరో వైపు నుంచి దూరుతున్నాయి. ఒంటరి రైతులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. రక్షణగా సోలార్ కంచెలు, నైలాన్ వలలు కట్టుకున్న లాభం లేకుండా పోతోంది. పొద్దస్తమానం శునకాలను వెంటబెట్టుకొని కావలి కాస్తున్నాం. ప్రభుత్వం కోతులను కట్టడి చేయాలి.

మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



దేవాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పోలీసులు, పరివర్తన్ సభ్యులు

కాసిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరు భాగస్వాములు కావాలని మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సందీప్ అన్నారు. జిల్లా మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం దేవాపూర్‌లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ దేవాపూర్ ఎస్‌ఐ గంగారాం, జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై వారి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. దీంతో తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులస్తున్నారన్నారు. ఎవరు కూడా మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, నిర్మూళనకు అందరు సహకరించాలన్నారు. మత్తు పదార్థాలు వినియోగించినా పోలీసు శాఖ డయల్ 100కు కానీ, నశా ముక్త్ భారత్ 14446 కు కానీ మిషన్ పరివర్తన్ 1908కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ గంగారాం, ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పరివర్తన్ కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు తప్పనిసరి

నెన్నెల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : పత్తి దిగుబడులు విక్రయించేందుకు రైతులు తమ వివరాలను కపాస్ కిసాన్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన అన్నారు. కోనంపేటలో బుధవారం యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. యాప్ డౌన్‌లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రానికి వెలితే పత్తి విక్రయం సులభతరం అవుతుందన్నారు. రైతులు తమ గ్రామానికి సమీపంలోని జిన్నింగ్ మిల్లును ఎంపిక చేసుకొనే వెసులు బాటు కూడా ఉందన్నారు. అనంతరం నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి విత్తన ఉత్పత్తి చేస్తున్న పొలాలను పరిశీలించారు. తెగుళ్ల, చీడపీడల నివారణకు రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆమె వెంట ఏఈవో రాంచందర్ ఉన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ కో కన్వీనర్ కాశెట్టి లక్ష్మణ్

జన్నారం, అక్టోబరు22 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 24న బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా బీసీ పోరాట సంఘం జిల్లా కోకన్వీనర్ కాశెట్టి లక్ష్మణ్ అన్నారు. బధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేసేందుకు బీసీలంతా ఏకతాటిపై తరలిరావాలన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం మేధావుల ఫోరం మాజీ ఐఎఎస్ చిరంజీవులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఈశ్వరయ్యతో పాటు పలువురు హాజరవుతున్నారని ప్రతీ ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ పోరాట కమిటీ నాయకులు కోడూరి చంద్రయ్య, నర్సయ్య, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా కొమురంభీం జయంతి

కాసిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీల ఆరాధ్యదైవం కొమురంభీం 125వ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని దేవాపూర్, కొండాపూర్ యాప, రొట్టెపల్లి, సాలెగూడ గ్రామాల్లో ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జల్ జంగల్ జమీన్‌ల కోసం నైజాం సర్కారుతో భీం చేసిన వీరోచిత పోరాటాలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు ఆడె జంగు, పెంద్రం హన్మంతు, మడావి హన్మంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, సంగ భూమయ్య, ఆత్రం శ్రీనివాస్, ధర్మారావు, వెంకటేష్, పాల్గొన్నారు.

డీసీసీ పీఠం వరించేదెవరినో...?

(5వ పేజీ తరువాయి)

ముఖ్య నాయకులు ఒక్కొక్కరితోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలు సేకరించిన అబ్జర్వర్ వివరాలను అధిష్ఠానానికి అందజేశారు. దరఖాస్తుదారుల్లో ఐదారుగురిని షార్ట్ లిస్ట్ కింద ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఆ జాబితానే అధిష్ఠానానికి అందజేయగా, ఈ నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. వారం రోజుల్లో డీసీసీ చైర్మన్ నియామకం పూర్తిచేసి, వచ్చే నెల మొదటి వారంలో తుది ప్రకటన విడుదల చేసే అవ కాశాలు ఉన్నాయి.

జోరుగా పైరవీలు...

డీసీసీ చైర్మన్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు నాయకులు పైరవీలకు తెరలేపినట్లు ప్రచారం జరుగుతోంది. తాము సన్నిహితులుగా ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రుల ద్వారా పీసీసీతోపాటు ఏఐసీసీ స్థాయిలో పైరవీలు చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అంతేగాకుండా ఏఐసీసీ పరిశీలకుని పర్యటన సందర్భంగానూ తమవంతు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. పరిశీలకుడు ఎవరెవరితో సమావేశం అవుతారో ముందుగానే తెలుసుకుని, వారితో సంప్ర దింపులు జరిపినట్లు తెలుస్తోంది. అయితే పలువురి అభిప్రాయాలు సేకరించిన అబ్జర్వర్ తన నివేదికను పార్టీ అధిష్ఠానానికి అందజేయగా, తుది నిర్ణయం కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు.

ఫిల్టర్‌బెడ్‌లో నాసిరకం ఇసుక

రోగాల బారిన ప్రజలు

పట్టించుకోని సింగరేణి అధికారులు

కాసిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : కాసిపేట 1వ గని ఫిల్టర్ బెడ్ నుంచి కాసిపేట, ముత్యంపల్లి, చిన్న ధర్మారం గ్రామపంచాయతీలకు సింగరేణి నీటిని సరఫరా చేస్తుంది. కానీ కలుషితమైన నీటిని ప్రజలు తాగడం వల్ల చర్మవ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారంలో తాగునీరు లేక అవస్థలు పడుతున్న కష్టాలపై స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో గని గేటు ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో స్పందించిన సింగరేణి అధికారులు ఫిల్టర్‌బెడ్‌ను శుద్ధి చేసి శుద్ధ జలాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఫిల్టర్‌బెడ్‌లో వినియోగించే ఇసుక సమీప వాగుల నుంచి తెచ్చి కలపడంతో నీరు మళ్లీ కలుషితం అవుతుంది. దీని వల్ల మళ్లీ ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. సింగరేణి భూగర్భ గనుల వల్లనే మూడు గ్రామపంచాయతీల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. కనీస అవసరాలకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే గోదావరి నుంచి తెచ్చే ఇసుకను ఫిల్టర్‌బెడ్‌లో నింపాలని ప్రజలు కోరుతున్నారు.

లేకుంటే కాసిపేట గనిని మళ్లీ ముట్టడిస్తామని ప్రజలు హెచ్చరించారు.



కాసిపేట ఫిల్టర్‌బెడ్‌లో కలుపుతున్న నాసిరకం ఇసుక ఇదే

పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కాసిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో పోలీసు వ్యవస్థ పని తీరు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దేవాపూర్ ఎస్‌ఐ గంగారాం అన్నారు. బుధవారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో డీఏవీ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో భాగంగా ఆయుధాల పనితీరు, పోలీసు వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతి పోలీసు ప్రజా సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేస్తారన్నారు. ఆయుధాల వినియోగం వాటి పనితీరు, పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. అనంతరం పోలీసు అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆయుధాల పనితీరును వివరిస్తున్న పోలీసులు

ఎంపిక పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోటపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్పోర్ట్స్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 హ్యాండ్‌బాల్ విభాగంలో బుధవారం మంచిర్యాలలోని ట్రినిటీ హై స్కూల్‌లో నిర్వహించిన ఎంపిక పోటీల్లో కోటపల్లి పీఎం శ్రీమోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్, పీడీ రాజయ్యలు తెలిపారు.

పాఠశాలకు చెందిన అంజలి, అభిరామ్‌లు హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు ఉమ్మడి జిల్లా జట్టు తరుపున రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, పీడీ

నిత్యావసర సరుకులు పంపిణీ

భీమిని, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నగుడిపేట గ్రామానికి చెందిన అరికిల స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమ కుటుంబాన్ని భీమిని ఎస్‌ఐ విజయ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన పెసరి లింగమూర్తి, తొగరి లక్ష్మీనారాయణలతో కలిసి 60 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఎస్‌ఐ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కావడంతో బియ్యం, నిత్యవసరాలు అందించామన్నారు. ప్రతి ఒక్కరు నిరుపేదలకు సహాయం చేయాలన్నారు. పేదలకు అండగా పోలీసు శాఖ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాస్, లక్ష్మణచారి, మహేశ్వరి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

రౌడీషీటర్ల ప్రవర్తనపై విచారణ

జైపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాల్లో గల రౌడీషీటర్లు, సస్పెక్టడ్‌ల ప్రవర్తనపై పోలీసులు విచారణ చేపట్టారు. రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ఇందారం గ్రామంలో రౌడీషీటర్లు, సస్పెక్టడ్‌లపై విచారణ చేపట్టారు. మండలంలో మొత్తం 47 మంది సస్పెక్టడ్‌లు, ఏడుగురు రౌడీషీటర్లు ఉన్నారని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ పేర్కొన్నారు. ఐదేళ్ల కాలం నుంచి వీరి ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు అయితే వీరిపై రౌడీషీట్ ఎత్తివేయనున్నట్లు సీఐ పేర్కొన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. జైపూర్ ఎస్ఐ శ్రీధర్, సీసీఎస్ ఎస్ఐ నజీర్, పోలీసులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు రండి

మందమర్రిటౌన్,అక్టోబరు22 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26న బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరు కావాలంటూ మందమర్రి జీఎం రాధాక్రిష్ణ మంచిర్యాల డీసీపీ భాస్కర్‌ను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఆయనను కలిసి పూల బొకేను అందజేసి ఆహ్వానించారు. మేళాకు సంబంధించినటువంటి ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. నిరుద్యోగ నిర్మూలన కోసం చేపడుతన్న కార్యక్రమానికి తాను తప్పకుండా హాజరవుతానని డీసీపీ పేర్కొన్నట్లు జీఎం తెలిపారు.

జనావాసాల్లో గేదెలు..ఇబ్బందుల్లో ప్రజలు

లక్షెట్టిపేట, అక్టోబరు, 22 (ఆంధ్రజ్యోతి): పల్లెటూర్లకు పశువులే అందం కానీ జనవాసాల్లో అవి ఉంటే జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. మండలంలోని గుల్లకోట గ్రామంలో జనవాసాల్లో గేదెల మందలను పెట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకుపోయినా కూడా పట్టిం చుకోవడం లేదంటున్నారు గ్రామస్తులు. వీటివల్ల తీవ్రంగా దోమలు వస్తున్నాయని రోగాల బారిన పడే అవకాశం ఉందంటున్నారు. వర్షం పడితే చాలు కంపు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచ్‌ల పాలన ముగియడంతో పూర్తి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకే అప్పగించారు. ఇక గ్రామాల్లో పారిశుధ్య పనుల నుంచి పన్నుల వసూలుతో పాటు ప్రతీ ఒక్కటి పంచాయతీ కార్యదర్శులే చేపట్టాలి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతీ పంచాయతీ కార్యదర్శి గ్రామంలోనే ఉండాలి. కానీ కొద్ది దూరంలోనే మండల క్రేంద్రం ఉండటంతో లక్షెట్టిపేటలో ఉంటూ తమకు కేటాయించిన గ్రామాల్లో విధులు చేపడుతున్నారు. కొంత మంది ఉద్యోగులు ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ విధులు చేపట్ట డంతో పనులు సక్రమంగా జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులపై కన్నేసి ప్రజలకు అందుబాటులో ఉండేలి గ్రామాల్లో ఉండే విధంగా చూడాలని కోరుకుంటున్నారు ప్రజలు.



గుల్లకోట గ్రామంలో జనవాసాల్లో గేదెల మంద

భక్తిశ్రద్ధలతో కాకోకు ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఆదివాసీలు

దండేపల్లి అకోబరు 22 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గుడిరేవులో పద్మల్‌పూరీకాకో ఆలయంలో ఆదివాసీలు పద్మల్‌పూరీకాకో అమ్మావారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. దేవాలయంలో వందలాది మంది ఆదివాసీలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రత్యేక వాహనల్లో తరలివచ్చారు. ముందుగా గోదావరి తీరంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మతల్లికి పూజలు చేశారు. అనంతరం కాకో అమ్మావారి ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. గిరిజనులు కుటుంబసమేతంగా తరలివచ్చి కాకోను గిరిజన సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు, పిండివంటలు, ప్రత్యేక భజనలు, గుస్సాడి నృత్యాలతో గోదావరి తీరం మార్మోగింది.

మహాసభల పోస్టర్లు విడుదల

తాండూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 24,25 తేదీల్లో మహబూబాబాద్ జిల్లాలో జరిగే తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్(సీఐటీయు) మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ జీవో నెంబరు 51 ని సవరించాలని, ఇళ్లు ఇవ్వాలని, వారానికి ఒకసారి బెల్లం, నూనెనలు ఇవ్వాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సభలకు పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ అకలా అలీ, బాబా అక్బర్ అలీ, హంస రాజు, రాజయ్య పాల్గొన్నారు.

మండల బీజేవైఎం అధ్యక్షుడిగా కందుల రమేశ్



జన్నారం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల బీజేవైఎం మండల అధ్యక్షులుగా కందుల రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్లు సభ్యులు గేడెం నగేశ్, నిర్మల్ జిల్లా అధ్య క్షుడు నితీష్ రాథోడ్‌లు కందుల రమేశ్‌ను నియమించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గడపగడపకూ బీజేపీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేస్తానన్నారు.



ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

- జిల్లాలో 40 కేంద్రాల ఏర్పాటుకు అధికారుల సన్నాహాలు
- 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- నెలాఖరులోగా ప్రారంభించేందుకు కసరత్తు
- గోనె సంచుల కొరత లేకుండా చర్యలు



ఆసిఫాబాద్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 56 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. 44వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ధేశించుకున్నారు. ఈ నెలాఖరులో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే అవకాశం ఉంది. కేంద్రాల ప్రారంభానికి క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే. అదనపు కలెక్టర్ డేవిడ్ పటుమార్లు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని వివిధ మండలాలలో మరో పది రోజుల్లో వరికోతలు ప్రారంభం కానున్నాయి. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 40 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో సహకార సంఘాల ఆధ్వ ర్యంలో 18, ఐకేపీ ఆధ్వర్యంలో 22 కేంద్రాలను ప్రారంభిస్తారు. మొదటిరకం ధాన్యానికి రూ.2389, రెండో రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర చెల్లించనున్నారు. గతేడాది మాదిరిగానే సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 నగదు బోనస్‌గా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

లక్ష్యానికి అనుగుణంగా..

జిల్లాలో ప్రభుత్వం లక్ష్యం మేరకు ధాన్యం సేకరణకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు 40 కేంద్రాలను ఏర్పాటు చేయ నున్నారు, ఇందులో 18 సహకార సంఘాల, 22 ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు రైతులు ధాన్యాన్ని అరబెట్టుకుని తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చేలా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగహన కల్పించనున్నారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తు ప్రదేశంలో ఏర్పాటు చేసి దోడ్డు రకం, సన్న రకం ధాన్యాలను కొనుగోలు చేసెందుకు వేరువేరు కేంద్రాలను ఏర్పాటు చేసేం దుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ధాన్యం సేకరణకు సరిపడా గన్ని బ్యాగులను అందుబాటు ఉంచనున్నారు. టార్పాలిన్ కవర్లు, ప్యాడిక్లీనర్లు, డ్రయ్యర్లు, తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ట్యాబ్‌లను అందుబాటులో ఉంచి రైతుల వద్ద నుంచి క్రమ పద్ధతిలో ధాన్యం కొనుగోలు ప్రక్రి యను ఇబ్బందులు తతెత్త కుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

మౌలిక వసతుల కల్పన..

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతులు కల్పించాలని అధికారులు నిర్ణయించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, నీడ సౌకర్యం కోసం టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటు ఉంచనున్నా రు. అలాగే రైతుకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లలో ఎంట్రీ చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలిస్తారు. అవసరాలకు అనుగుణంగా లారీలు, హమాలీలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

పకడ్బందీగా ఏర్పాట్లు..

- డేవిడ్, అదనపు కలెక్టర్



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా కొనసాగించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం. తూకం యంత్రాలు, తేమ కొలిచేమీటర్లు టార్పాలిన్ కవర్లు, గన్ని బస్తాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించాం. కొను గోలు కేంద్రాలకు రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం.

యువత క్రీడలపై దృష్టి సారించాలి



ఎంపికైన జిల్లా జట్లతో పీడీలు, పీఈటీలు, అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి):యువత క్రీడలపై దృష్టి సారించా లని అధికారులు అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన క్రీడా పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి హ్యాండ్‌బాల, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొనగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ వెంకటేష్ తెలిపారు. ఈ పోటీలను గిరిజన సంక్షేమ శాఖ ఏసీఎంఓ ఉద్దవ్, క్రీడల అధికారి షేకు, ఏటీడీఓ చిరంజీవి, పీడీ మీనా రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు విద్యాసాగర్, కృష్ణమూర్తి, లక్ష్మణ్, సత్యనారాయణ, శారద, హరీష్, యాదగిరి, సాయి, భవ్య, సరోజ, విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, రవిలు పాల్గొన్నారు.

నేడు వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్‌లోని సింగరేణి హైస్కూల్‌లో అండర్-14 వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు గురువారం నిర్వహించనున్నామని డీఈవో దీపక్ తివారి, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24న లక్సెట్టిపేట మహాత్మజ్యోతిబాఫూలే పాఠశాలల్లో అండర్-19 బాలబాలికల జిల్లా స్థాయి, ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ బాబురావు, డీఐఈవో అంజయ్య తెలిపారు.

ఆదివాసీల ప్రత్యేక పూజలు

జైనూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గ్రామాల్లో దండారి ఉత్సవాల ముగింపు కోలబోడీ పూజలు చేశారు. ఎక్కడ చూసినా దండారి గుస్సాడీ నృత్యాలు కొనసాగుతున్నాయి. లెండిజాల, మాణిగూడ, గూడమమడా, గౌరీ, కాశీపటేల్‌గూడ, రాసిమెట్ట, బూసిమెట్ట, డబోలీ, ఆశపల్లి గ్రామాల్లో పూజలు కొనసాగుతున్నాయి.

సీసీ కెమెరాలు అమర్చుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై సర్తాజ్ పాషా

బెజ్జూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సీసీ కెమెరాలు అమర్చు కోవాలని ఎస్సై సర్తాజ్ పాషా అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం వ్యాపారులకు సీసీ కెమెరాల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు జరిగే సమయంలో సీసీ కెమెరాల కీలకంగా మారుతాయని అన్నారు. ఇందు కోసం ప్రతి ఒక్కరూ సహకరిం చాలని కోరారు. అదే విధంగా సైబర్ నేరాలపై కూడా అప్రమత్తం గా ఉండాలని సూచించారు. అనవసరమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, లింకులు ఓపెన్ చేస్తే ఖాతాల్లో ఉన్న డబ్బులు పోతాయని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కుమరం భీం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజన తెగల హక్కులు, జల్‌జంగల్ జమీన్ కోసం పోరాడిన కుమరం భీం, ఎడ్లకొండు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడా లని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఆసిఫాబాద్ మండలం రౌటసంకెపల్లి గ్రామం లో బుధవారం కుమరం భీం, ఎడ్ల కొండు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే కోవ లక్ష్మి పాల్గొని జెండా పూజ నిర్వహిం చారు. అనంతరం కుమరం భీం, ఎడ్లకొం డు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గిరిజన తెగల హక్కులు, జల్‌జంగల్ జమీన్ కోసం పోరాడిన కుమరం భీం, ఎడ్లకొండు ఆదర్శాలను ప్రస్తుత పాలకులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, నాయకులు అర్జుమాస్టర్, కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, బీజేపీ సీనియర్ నాయకులు అరిగెల నాగేశ్వర్రావు, బలరాంనాయక్, గుణవంతరావు, కుమరం భీం వారసులు కుమరం వెంకటేష్, కుమరం రాము, కుమరం అంబరావు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): జోడేఘాట్‌లో కుమరం భీం జయంతిని గ్రామస్థులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు రాజేశ్వర్, మోతిరాం, దుందేరావు, మారు, మారుతి, గంగారాం, లక్ష్మణ్, బాగుబాయి, రేణుకా, జంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): జల్ జంగల్ జమీన్ కోసం పోరాడి అసువులు బాసిన గిరిజనుల ఆరాధ్య దైవం కుమరం భీం జయంతి సందర్భంగా గ్రంథాలయంలో పలువురు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సదానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో కుమరం భీం చిత్రపటానికి పలువురు నాయకులు పూల మాల లు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీ హక్కుల భీం ఘటనే అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుష్పలత, నాయకులు తిరుపతి, సకారాం, శ్రీదేవి, అమృత, లలిత, నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కుమరం భీం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య కుమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుమరం భీం ఆశయాల సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రౌటసంకెపల్లిలో కుమరం భీం, ఎడ్లకొండు విగ్రహాలకు పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, నాయకులు

రవాణాశాఖ చెక్‌పోస్టు మూసివేత



చెక్ పోస్టులోని సామగ్రిని పరిశీలిస్తున్న డీటీవో రాంచందర్

వాంకిడి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వాంకిడి సరిహద్దులోని రవాణాశాఖ చెక్‌పోస్టును బుధవారం సాయంత్రం ఐదు గంటలకు మూసివేశారు. జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షణలో చెక్‌పోస్టులోని కంప్యూటర్లు, ఇతర సామగ్రిని జిల్లా రవాణా కార్యాలయానికి తరలించారు. చెక్‌పోస్టువద్ద ఉన్న బోర్డులను తొలగించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి చెక్‌పోస్టును మూసి వేస్తున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి రాంచందర్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు రవాణా చెక్‌పోస్టును మూసి వేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చెక్‌పోస్టులోని కంప్యూటర్లు, ఇతర సామగ్రిని జిల్లా కార్యాలయానికి తరలిస్తున్నామన్నారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బందిని డీటీసీ ఆదిలాబాద్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశాలు వచ్చాయని తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుంచిఈ చెక్‌పోస్టులో రవాణా శాఖకు సంబంధించిన సిబ్బంది గానీ అధికారులు ఎవరు పనిచేయరని అన్నారు. వాహనదారులు ఎవరు ఇక్కడ వాహనాలు నిలిపివేయవద్దన్నారు. ఎవరైనా వాహనదారుల నుంచి డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాశాఖ అధికారి రాంచందర్ హెచ్చరించారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఏఈవో రెహమాన్

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పత్తి సాగు చేసే రైతులు సీసీఐ అందుబాటులోకి తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏఈవో రెహమాన్ అన్నారు. మండలంలోని మోతుగూడ గ్రామంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై బుధవారం ఏఈవో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిని అమ్ముకునే రైతులు తప్పని సరిగా యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న తరువాతే పత్తిని సంబంధిత సీసీఐ జిన్నింగ్ మిల్లుకు తీసుకు వెళ్లాలని సూచించారు. యాప్ ద్వారా తమ పూర్తి వివరాలు పొందు పరిచి స్లాట్ బుక్ చేసు కోవాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఏఈవోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు ప్రభాకర్, వినోద్, అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

4.75 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

సిర్పూర్(టి), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మహారాష్ట్రకు తరలించేందుకు సిర్పూర్(టి) రైల్వే స్టేషన్‌లో సిద్ధంగా ఉంచిన 4.75 క్వింటాళ్ల రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్ తెలిపారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టి మహారాష్ట్రలోని వీరూర్‌కు అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు తెలిపారు.



పట్టుబడిన రేషన్ బియ్యం

ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి



దండారి నృత్యం చేస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

కెరమెరి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఏఎస్పీ చిత్తరంజన్‌కుమార్ అన్నారు. కెరమెరి మండలం పెద్దసాకడ గ్రామంలో బుధవారం నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఏఎస్పీ చిత్తరంజన్‌కు మార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు సంప్రదాయ పద్ధతిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏత్మాసుర్ పేన్ దేవత లకు పూజలు నిర్వహించి గిరిజనులతో కలిసి దండారీ నృత్యం చేశారు. గుస్సాడీలు, దండారి బృందాలతో పాటు ఆదివాసీ యువతతో కలిసి సంప్రదాయ నృత్యం చేస్తూ ఉత్సాహ వాతావరణంలో మమేకమయ్యారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై మధుకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం చేసి.. రోడ్డుపై గుంతలు పూడ్చి..

తిర్యాణి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విజయనగరం నుంచి గంభీరావుపేట గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఏర్పడిన గుంతలను బుధవారం అనిల్ అన్న యువ సైన్యం ఫౌండర్ అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పూడ్చివేశారు. ఈ సందర్భంగా అనిల్‌గౌడ్ మాట్లాడుతూ రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడు తునాన్నరని చెప్పారు. ప్రజల కష్టాలను చూసి తన సొంత నిధులతో మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షుడు వినోద్, యూత్ సభ్యులు సాగర్, వెంకటేశంగౌడ్, హరీష్‌కుమార్, వంకర్, అమర్, సాయికిరణ్, విజయ్, శంకర్, కొమురయ్య, కిష్టయ్య, అశోక్, రాంచందర్, గోపాల్, శ్రావణ్, వినోద్, విజయ్, అర్జున్, శంకర్, శ్రీనివాస్, నరేష్, సత్తయ్య మల్లేష్, ప్రసాద్, శంకర్, గణేష్, దీపక్, రంజిత్, కొమురయ్య, మంగు, శంకర్, చిన్నయ్య, జగన్నాథ్‌రావు, బాపు, సంతోష్, సుశాంత్, వెంకటేష్, వినోద్ పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న యువ సైన్యం సభ్యులు

కంటి వైద్య శిబిరానికి స్పందన



వృద్ధులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): చిర్రకుంట గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎల క్షన్ కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో వారి తం డ్రి లక్ష్మయ్య వర్ధంతిని పురస్కరించుని బధ వారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా 85 మందికి పరీక్షలు నిర్వహించారు. 68 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. 17 మందికి అద్దాలు పంపిణీ చేశారు. శిబిరంలో పాల్గొన్న వారికి భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వినోద్‌కుమార, డాక్టర్ కీర్తి శ్రీనాథ్, శ్యాం, ప్రవీణ్‌యాదవ్, సాయి, బీజేపీ నాయకులు రాజేంద్రప్రసాద్, పెంటన్న, దీపకరావు, లక్ష్మణ్, మురళీగౌడ్, మధుకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.